# నాటక శిల్పం




'కావ్యేషు నాటకం రమ్యం' ఇది జగమెరిగిన మాట. నాటక కళను అభివర్ణించడానికి ఇంతకంటే సమంజసమైన మాట ఉండక పోవచ్చు. నాట్యం, సంగీతం, సాహిత్యం, అభినయం... సర్వకళల సమాహారాన్ని ఒకే భూమికపై ఆవిష్కరించగలిగే శక్తి నాటకానికుంది. శతాబ్దాలకు పూర్వమే ప్రపంచ వీధుల్లో నాటక కళ పుట్టింది. తెలుగు వాకిట కూడా నాటకరంగ ఆవిర్భావానికి వందేళ్ళకు పైగా చరిత్ర ఉంది. నాటకం అంటే కేవలం ఒక కళ మాత్రమే కాదు. విద్య, పరిశోధన, అధ్యయనం, ప్రాపంచిక గమనంలో ఆధునిక పోకడల్ని విశ్లేషించడం, సమన్వయం చేసుకోవడం ఇలా ఎన్నో శాఖల సంగమంగా నాటకం ఎదుగుతోంది. టీవీ, సినిమా, రేడియో వంటి మాధ్యమాలు మరింత శక్తిని పుంజుకుంటున్న క్రమంలో నాటక కళను సంపూర్ణంగా అర్థం చేసుకోడానికి తెలుగులో 'నాటక శిల్పం' రావడం ముదావహమైన విషయం. కొన్ని విషయాలు కొందరు చెప్తేనే బాగుంటుంది. నాటకం గురించి ఆచార్య మొదలి నాగభూషణ శర్మ చెబితేనే బాగుంటుంది అని చెప్పడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదు. తెలుగు నాటక రంగంలో ప్రయోగిక అంశాలతోపాటు నాటక కళపై ఎప్పటికప్పుడు శాస్త్రీయ దృక్పథాన్ని బలపరుస్తూ, అవగాహన కలిగిస్తూ నాటకరంగానికి చెందిన వ్యక్తులతో నడిచొచ్చే శర్మాజీని తెలిసివారంతా నాటకరంగ లైబ్రరీగా అభివర్ణిస్తుంటారు.

నాటక రంగానికి సంబంధించి పాశ్చాత్య నేపథ్యాన్ని కలుపుకుంటూనే నాటక కళ శిల్పాన్ని, చాతుర్యతను సవివరంగా మొదలి పొందుపరిచారు. నాటకం, దాని రూపురేఖలు, ఆధారిత సాహిత్య ప్రక్రియలు, దీనిలో ఇమిడివున్న భారతీయ, పాశ్చాత్య సిద్ధాంతాలు ఒక క్రమపద్ధతిలో వివరించారు. నాటకాభిమానులు మొదలుకుని, విమర్శకులు, పరిశోధకులు, విద్యార్థులు... అందరికీ ప్రయోజనాన్ని ఇచ్చే పుస్తకమిది.

నాటక శిల్పం; **రచన:** మొదలి నాగభూషణ శర్మ
**పేజీలు:** 200; **వెల:** రూ.80
**ప్రతులకు:** విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు